


# క్రియామూర్తి క్రియ

గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు

**ఉ**దయం వేళ - ఆరూముప్పావు దాటింది. ఢిల్లీవెళ్లే కర్నాటక ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాదు స్టేషన్‌లో సిద్ధంగా ఉంది.

క్రియామూర్తి స్టేషన్ బయట ఆవరా బావరా ఆటో దిగాడు. రెండు చేతి సంచుల్తో కంగారు కంగారుగా ప్లాట్‌ఫారం మీదికొచ్చాడు. రిజర్వేషన్ చార్టుల దగ్గరకొచ్చి తన లగేజిని దింపుకుని రుమాల్తో మొహం తుడుచుకుని, తాపీగా జేబులోంచి టికెట్లు తీసి చూసుకున్నాడు. రిజర్వేషన్ చార్టుల్లో తన పేరు లేదు. మళ్ళీ మళ్ళీ కిందకీ పైకీ గుచ్చి గుచ్చి చూశాడు. ఎక్కడా తన పేరు లేదు. అదిరిపోయాడు.

లగేజినంతనీ మోసుకుంటూ గబగబా ప్లాట్‌ఫారం వైపునుంచే రిజర్వేషన్ రూమ్ దగ్గరకొచ్చాడు. అదృష్ట వశాత్తూ తలుపు తెరిచుంది. లోపలికెళ్ళి గళ్ళచొక్కా గుమాస్తాతో ఏదో చెప్పబోయాడు.

ఆ గుమాస్తా కర్కశంగా "మీరు లోపలికి రాకూడదు. అటు తిరిగి బయటినించి కిటికీ దగ్గరికి రండి !" అన్నాడు.

"బయట చాలా పెద్ద క్యూ ఉంది గదా" అన్నాడు క్రియామూర్తి.

"ఉంది. ఉంటే ?...ప్లీజ్ గో అవుట్ ! కమ్ దట్ సైడ్!"

"వెళ్తాన్‌సార్, వెళ్లక ఇక్కడ ఉంటానా ? ... ఈ రిజర్వేషను టికెట్ చూడండి. ఈ రోజు కర్నాటకకి పదిరోజుల క్రితం దీన్నిమీరే నాకు ఇష్యూ చేసారు. ఇప్పుడు చార్ట్‌లో నా పేరు లేదు. ఏం చెయ్యాలి. ?"

"ఏంటీ, మీ పేరు లేదా?..." గుమాస్తా చటుక్కున తన వాచీ చూసుకున్నాడు. చకచకా రిజిష్టరొకటి తిరగేసాడు. చటుక్కున దాన్ని మూసేసాడు. మూర్తివైపు ఎగా దిగా ఓ సారి చూసాడు. అన్నాడు "ఉండే ఉంటుంది. చూసుకోండి ! టికెట్ ఇష్యూ చేశాక కోచ్ ఎల్లాట్ చేయకుండా ఉంటామా, చార్ట్‌లోకి ఎక్కకండా ఉంటుందా. వెళ్లండి. వెళ్లి మరోసారి చూసుకోండి!"

మూర్తి తన లగేజి కిందికి దించాడు. నిశ్చయంగా అన్నాడు. "చూసానండి" మూడు సార్లు చూశాను. అన్ని పేర్లూ కింతస్థం కూడా చేశాను. కానీ నా పేరు లేదు."

"ఎందుకుండదండి ! ఉండే ఉంటుంది. వెళ్ళి మరోసారి చూడండి."

మూర్తి ఏదో అనబోయాడు. గుమాస్తా మీదపడి కొట్టినంత పనిచేస్తూ గదమాయించాడు. "ఇంకోసారి చూడమని చెబుతూంటే మీగ్గాదూ !... ఇదిగో, ఇంకో పది నిమిషాల్లో బండి వదిలేస్తున్నాడు... మీ ఇష్టం !"

మూర్తికి సహనం చచ్చింది అన్నాడు. "నో యూజ్ అఫ్ క్రైయింగ్ సార్ !...మీరొచ్చి చూపించండి థాంక్స్ చెబుతాను.... అసలు మీ దగ్గర చార్ట్‌కాపీ ఉంటుంది కదా ! అందులో చూడండి !"

అమాయకుణ్ణి చూసినట్టు మూర్తిని చూసాడు గుమాస్తా. చటుక్కున సీట్లోంచి లేచి "సరే" నంటూ అంతవరకూ పక్కన నుంచుని చూస్తూన్న తెల్లచొక్కా గుమాస్తాతో "ప్లీజ్, నా వర్కు చూస్తుండండి" అని, చటుక్కున బయటికెళ్లిపోయాడు.

రెండు మూడు నిముషాలు గడిచాయి. తెల్లచొక్కా గుమాస్తా, బయట క్యూలో ఉన్న వాళ్లిద్దరికి రిజర్వేషన్లు రాశాడు. మూర్తికి క్షణం ఒక యుగంగా గడుస్తోంది. అటూ ఇటూ చూస్తూ నుంచున్న వాడల్లా ఈ గుమాస్తాతో "ప్లీజ్, మీరైనా చూడండి, మీ ఆఫీస్ కాపీలోనైనా నా పేరుందో లేదో !" అన్నాడు.

తెల్లచొక్కా గుమాస్తా ఉండదుసార్, అక్కడ లేకపోతే ఇక్కడా ఉండదు. కావలిస్తే చూడండి" అంటూ అక్కడున్న ఫైల్లోంచి చార్టులు తీసాడు. పేజీలు తిప్పి మూర్తికి చూపించాడు. అన్నాడు "మీ పేరు చార్టులోకి ఎక్కలేదు. మిస్సయింది."

మూర్తి హతాశుడయ్యాడు. "నన్నిప్పుడేం చెయ్యమంటార పోనీ ఖాళీ బెర్త్ ఏదయినా ఉంటే ఇప్పుడు ఎల్లాట్ చెయ్యండి."

"బుకింగ్‌లో ఖాళీ ఒక్కటి కూడా లేదు. కాన్సిలేషన్సూ త్రూ బెర్త్ ఏదైనా ఖాళీ ఉందేమో, లేట్ కాన్సిలేషన్ ఏదైనా వ దేమో వెళ్లి కండక్టర్లని అడగండి."

మూర్తి టైము చూసుకున్నాడు. ఏడూ ఎనిమిది ! "ఇ ఖర్మండీ నాకు ! పదిరోజుల క్రితం రిజర్వేషను చేసుకున్నా న్యూసెన్సు తప్పకపోవటమేంటండీ" అన్నాడు. చకచకా సంచ బయటికి నడిచాడు.

ఒక టి. టి. యి. ని కలిసాడు. తన సెకండ్ క్లాస్ ఐ టికెట్టు చూపించి తన పరిస్థితిని వివరించాడు. ఏ. సి. క్లాసులోనై సరే ఒక్క బెర్తు ఇప్పించమన్నాడు. కనీసం ఎక్కడైనా సీటు ఇప్పించమని దీనంగా బతిమాలుకున్నాడు.

కండక్టరు వింతగా చూసాడు. నవ్వాడు. అన్నాడు. "ఏ సార్, ఆసియాడ్ ఆటలు జరుగుతున్నాయి గదా, బెర్తులు ఖ వుంటాయా ! ఏ. సి. టికెట్టుతో గూడ్సు వాగన్లు ఎక్కమన ఎక్కేస్తారు. అట్లా ఉన్నారు జనం. సారీ, నేనేం చెయ్యలే నేనే కాదు ఏ. టి. టి. యీ. కూడా ఏమీ చెయ్యలేడు మీరాయ సొంత అల్లుడైనా సరే !"

సార్, సార్, ఈ బండీలో ప్రయాణం చెయ్యకపోతే జీవితమే నాశనమైపోతుంది. తప్పొకరిది శిక్షొకరిదీనా !...ప్లీ నేనేం చెయ్యాలో చెప్పండి, ప్లీజ్ !"

"మీరేం చేసినా చెయ్యకపోయినా ఈ బండీలో మా ప్రయాణం చెయ్యలేరు. ఐయామ్ సో సారీ సర్ !" టి. టి. యి ఎటో వెళ్లిపోయాడు.

◆ ◆ ◆ ◆

పక్కన నుంచుని వింటున్న ప్రయాణీకులు ఇద్దర్లో ఒక "ఈ రైల్వే లం — కొడుకులింతేనండి. సీట్లు అమ్మేసుకుని అ పోయినయ్యంటారు. ఈడెక్కించడనుకోండి, ఇంకెవణ్ణో ఎక్కి నివ్వడు... ఓ పాతికో యాభయ్యో తీసి ఆడి జేబులో కుక్కెయ పోయారా! — ఏంటో అమాయకుళ్ళాగున్నార్రా!" అన్నాడు.

◆ ◆ ◆

క్రియామూర్తికి ఏడుపొచ్చినంతపనైంది. స్టేషను సూపర్నెంట రిపోర్టు చెయ్యక తప్పదనుకున్నాడు. వెళ్ళాడు. సూపర్నెంట కలిసాడు. అన్నాడు : "సార్ రేపు సాయంత్రం నాకు ఢిల్లీ ఇంటర్వ్యూ ఉంది. ఎంతో శ్రమపడితేనే గాని ఈ ఇంటర్వ్యూ రాలే

' కన్యాయం జరిగింది. నా పేరు రిజర్వేషన్ చార్టులో లేదు. నికి బాధ్యత ఎవరని అడగటంలేదు. నాకిప్పుడు ఎకామడేషన్ ప్పించండి, ప్లీజ్!''

సూపర్నెంటు "అరెరె!" అన్నాడు. ఛీప్ రిజర్వేషన్ న్‌స్పెక్టర్ దగ్గరకెళ్ళాడు. రిజర్వేషన్ చార్టునూ, మూర్తి టిక్కెట్లనూ రిశీలించాడు. "మీ పేరు చార్టు కెక్కలేదు. ఎక్కడో పొరపాటు రిగింది.'' అన్నాడు. రిజర్వేషన్ గదిలోకెళ్ళాడు. అక్కడ, ఇందాకటి ల్లచొక్కా గుమాస్తాయే కూర్చొనున్నాడు. ఆ రిజర్వేషన్ తను ుక్ చెయ్యలేదనీ,చార్టు తయారుచేసేది కూడా ఆ ఇంకో గుమాస్తాయే నీ అతను చెప్పాడు. ఆ 'ఇంకో గుమాస్తా', గళ్ళచొక్కా మాస్తాయే ననీ మూర్తికి అర్థమయింది.

"ఆయనేడి?'' – అడిగాడు సూపర్నెంటు.

"లేడు సార్, బయటికెళ్ళాడు'' అన్నాడు ఆ గుమాస్తా.

సూపర్నెంటు చార్టుతో మళ్ళీప్లాట్‌ఫారంమీదికొచ్చాడు. ఎవడో ోర్టర్ని పిలిచి ఎవర్నో కలుసుకుని బెర్తుందేమో కనుక్కు రమ్మని లిచాడు. రిప్లయి కార్డులాగా నిమిషంలో వెనక్కొచ్చేశాడు, "ఒకటి ండా ఖాళీలేదంట సార్!'' అన్నాడు

సూపర్నెంటు హఠాత్తుగా టైము చూసుకున్నాడు. "అరె! యిదు నిమిషాలు లేటు. ఇంకా స్టార్ట్ వ్వదేంటి!'' అన్నాడు.

అక్కడే ఉన్న పోర్టరు "వాక్యూమ్ డౌనయింది సార్ ఇంకా ౩ నిమిషాలు పడుతుందట'' అన్నాడు.

సూపర్నెంటు చటుక్కున కదలబోయాడు. మూర్తి, "సార్, మాటేంటి?'' అన్నాడు.

ఇహ తప్పదన్నట్టు మొహంపెట్టి సూపర్నెంటు, "ఒరేయ్, పి. లో డి కోచ్ లో టి.టి.యి. మోహితే ఉన్నాడు చూశావా ( బెర్తు లేటు కాన్సిలేషనయిందని ఆయన యిందాక నాతో న్నాడు. ఈయన్ని ఆయన్దగ్గరికి తీసికెళ్లు'' అంటూ, మూర్తివైపు ిగి, "ఆంధ్రప్రదేశ్‌కి మార్తారా? ఏ. సి. బెర్తు మరి! డిఫరెన్సు ట్టాలి!'' అన్నాడు.

"మూర్తి ఆత్రుతగా "యస్ సర్'' అంటూ బయల్దేరబోయాడు

ఆ పోర్టరు రెండడుగులేసి చూసి, "ఏ.పీ. వదిలేసాడు సార్'' ు "వెడతాను సార్'' అంటూ వెళ్ళిపోయాడు.

స్టేషన్ వదిలి వెళ్ళిపోతోన్న సికింద్రాబాద్ న్యూఢిల్లీ వెళ్ళే ధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ దూరంగా వెళ్ళిపోతూ తనని వెక్కిరిస్తున్న ిపించింది మూర్తికి.

సూపర్నెంటు, "సారీ సర్'' అంటూ కదలబోయాడు. మూర్తి "జస్టే మినిట్ సర్!'' అంటూ అతనికి అడ్డు వెళ్ళాడు. అన్నాడు.

"మీ రైల్వే రూల్సు ప్రకారమే నాకు పది రోజుల ముందుగానే న్యూఢిల్లీకి రిజర్వేషన్ బుక్ చేశారు మీరు. ఈ రోజు చికాకు లేకండా నా బెర్త్‌లో నేను ప్రయాణించగలనని అనుకున్నాను. మిమ్మల్ని నమ్మాను. మీరిప్పుడు నాకు ఎకామడేషన్ లేదంటున్నారు. నేనేం చెయ్యాలి? ఈ ప్రయాణం నేను వాయిదావేసుకోలేను. ప్లీజ్ అడ్వయిజ్ మి!''

సూపర్నెంటు మూర్తివైపు వెర్రిగా చూసాడు. అన్నాడు: "నథింగ్ టు అడ్వయిజ్ యూ!''

అంతవరకూ ఆవేశంతోఉన్న అతని కంఠం తీవ్రంగా మారింది. మొహం ఎర్రబడగా మూర్తి అన్నాడు: "అయితే నేను గక్షణం రైల్ నిలయానికి, జనరల్ మానేజర్‌కి ఫోన్ చేస్తాను. నాకు ఎకామడేషన్ ఎందుకివ్వరో చూస్తాను!''

సూపర్నెంటు మొహం చటుక్కున నల్లబడింది. రెండు మూడు క్షణాలు మిర్రిమిర్రి చూశాడు. అంతలో ఆ నలుపు విరిగింది. చిన్న చిరునవ్వు మొహం మీద తేలింది. ఉన్నుండి "మీ ఇష్టం'' అని గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాడు తన గదివైపు.

* * *

ముగ్గురు వయస్సుమళ్ళిన వాళ్ళు - పక్కన నుంచుని ఇదంతా గమనించినవాళ్ళు వాళ్ళలో వాళ్ళు అనుకుంటున్నారు:

"ప్చ్, లాభంలేదండి, లెథార్జీ, కరప్షన్, నెగ్లిజెన్సు – ఇవ్వి పెరిగిపోయాయండి దేశంలో!.... ప్రతి డిపార్టుమెంటూ అంతేనను కోండి! ప్యూన్నుంచి ప్రైమ్ మినిష్టరుదాకా స్వార్థం చూసుకొనేవాళ్లే గాని, పక్కవాడి ఇబ్బందులు చూసేవాడే లేడంటే నమ్మండి!''

"ఔనౌను! మారోజుల్లో-అంటే నేను నాగపూర్ సెక్షన్లో స్టోర్సు సూపర్నెంటుగా పనిచేసే రోజుల్లో దొరలు-ఏంటి, ఇంగ్లీషు దొరలు– ఆహా, ఏం పరిపాలన చేసేవాళ్ళంటే! ఇదే ఆరోజుల్లో జరిగిందను కోండి, ఆ బుకింగు క్లార్కు దగ్గర్నించి ఈ సూపర్నెంటుదాకా అందర్నీ తోలు తీసి ఎండేసేవాళ్ళు. అంటే, లిటరల్‌గా, ఎండెయ్యట మేనన్నమాట! ఇప్పుడేముందిలెండి! రోజులు మారిపోయాయి. మరిహ బాగుపడవ్!''

"ఇంతకీ ఈ కుర్రాడి విషయం చూడండి పాపం! ఏ పరీక్షకో, రోగిష్టి తల్లిదగ్గరికో వెళుతున్నట్టున్నాడు. ఇంకేం వెడతాడు! ఫోన్ చేస్తానంటున్నాడు, పౌరుషం బాగానే ఉంది! పౌరుషంతో పస్తవుతాయి

టండీ, ఈ కుళ్ళురోజుల్లో! ఆ సూపర్నెంటుకే ఓ యాభై ఇస్తే ఇట్టే పనయిపోయేది! ప్చ్, పాపం!"

ఫోనెక్కడుందా అని దిక్కులు చూస్తుండగా ఈమాటలు చెవిలో పడ్డాయి మూర్తికి. వేడెక్కిన రక్తం తలకి ప్రసరిస్తూండగా, కాళ్ళకిందే భూమి కుంగిపోతూన్నట్టనిపించి కాళ్ళు తేలిపోతుండగా, కళ్లు తిరుగుతున్నట్టనిపించగా, పొర్లుకొచ్చిన దుఃఖం కళ్ళలోకి నీళ్ళు ఎగతన్నగా రుమాలుతో తుడుచుకున్నాడు అతను. తను నిస్సహాయుడా? ఏమీ చెయ్యలేడా? ఎమ్. ఏ. చదువుకున్న తనకే ఇంత జరుగుతుంటే చదువు లేని కోట్లాదిమంది జనం గతేమిటి! తనకన్నా దౌర్భాగ్యులకు గతేమిటి?... నో, నో ఈ అన్యాయానికి అడ్డుకట్ట వెయ్యాలి! తను విజయం పొందక పోవచ్చు. కానీ ప్రయత్నం చేసితీరాలి! ఏం చెయ్యాలి! ఏం చెయ్యాలి!... ఫోనెక్కడ? ఫోనెక్కడ?'... ఇట్లా అనుకుంటూ ఉండగా, గార్డు విజిలూ, పచ్చలైటూ అతని దృష్టికొచ్చాయి.

కర్నాటక ఎక్స్‌ప్రెస్ కదిలింది. నెమ్మదిగా నడుస్తోంది.

*　　　*　　　*

మెరుపు లాంటి ఆలోచన అతనికి స్ఫురించింది.

క్రియామూర్తి ఒక్కఉదుటున తన లగేజితో పరిగెత్తాడు. పరిగెత్తి పరిగెత్తి ఎట్లాగోట్లా అందుబాటులో కొచ్చిన పెట్టెలో కెక్కేసాడు. టి.టి.యి. చెయ్యి అడ్డం పెట్టి వారిస్తున్నా మూర్తి ఆగలేదు.

ఎక్కీ ఎక్కగానే చటుక్కున అలారం గొలుసు వెతికాడు. ఒక్క దూకుతో దాన్ని అందుకున్నాడు. బలంకొద్దీ లాగాడు.

బయల్దేరిన బండి బయల్దేరినట్టే కీచు మంటూ ఆగింది. గట్టిగా యాభై గజాలు కూడా వెళ్ళలేదు! టి. టి. యీ. నిర్ఘాంతపోయి చూస్తున్నాడు.

బండి ఆగీ ఆగగానే గార్డూ, స్టేషన్ సూపర్నెంటూ, ఫస్టు ఇంజన్ డ్రైవరూ పరుగెత్తుకుంటూ వచ్చారు. గార్డు తిడుతున్నాడు: "అసలే వాక్యూమ్ డౌన్‌తో బండి లేటు. ఈ స్కౌండ్రల్స్‌కి గొలుసు తప్ప ఇంకేం కనిపించలేదా లాగేందుకు, పిసికేదుకూ?— హూ యీజ్ హి!"

క్రియామూర్తి ప్లాట్ ఫారం మీదికి దిగాడు. "ఇటీజ్ ఐ సార్!"

వెనకాల్నించి దిగిన టి. టి యీ. కూడా "అవును, ఇతనే! దిస్ యీజ్ ది మాన్!" అన్నాడు.

గార్డు కళ్ళల్లో నిప్పులు కురిసాయి. "యూ బ్లడీ ఫూల్, ఇ కర్నాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అనుకున్నావా కాకినాడ కొబ్బ బొండాల పాసెంజరనుకున్నావా!... నీ టికెట్ ఏది?"

మూర్తికి కాళ్ళు వణుకుతున్నాయి. గుండె విపరీతమైన వేగంతో కొట్టుకుంటోంది. అయినా అతని మనసు మాత్రం పరమ ప్రశాంతంగా ఉంది. అతన్ని కర్తవ్యోన్ముఖుణ్ణి చేస్తోంది.

మూర్తి తాపీగా టికెట్లు తీసిచూపించాడు.

గార్డన్నాడు "నీది బి కోచ్. ఎఫ్ కోచ్‌లో ఎక్కావేమిటి? పోనీ ఎక్కావే అనుకో దానికి చెయిన్ లాగాలా? కాజీపేటలో మారొచ్చుగా?— ట్రెయిన్‌ను డిటెయిన్ చెయ్యటమంటే బాటరీ రైలుని ఆపటమనుకున్నావా—?

మూర్తి "సార్, మాటలు అనవసరం మీరన్నట్లుగానే నా బి కోచ్. బి కోచ్‌లో నాకు ఎకామడేషన్ చూపించండి"

"దటీజ్ యువర్ అవుట్‌లుక్. వెళ్ళి టి. టి. యీ. ని అ గాలి. నన్నా అడిగేది?"

"అడిగాను ఎకామడేషన్ లేదన్నాడు".

"ఈజిట్! .. ఇది...ఎప్పుడో ... పదిరోజుల కిందట.. ఇస్యూ అయిన—టిక్కెట్టులాగా ఉంది. ఎకామడేషన్ లేకపోవ మేంటి!— పద చూద్దాం ... ఎక్స్ స్టేషన్లోనే డిలే అయితే అ మేంటయ్యా!" గార్డు కదలబోయాడు.

సూపర్నెంటు కల్పించుకున్నాడు "మిస్టర్ జీవరత్నం, ఇతని రిజర్వేషనయితే బుక్ అయింది కానీ ఆ బుకింగ్ చార్టులో కెక్కలేదు బి కోచ్‌లో ఎకామడేషన్ లేదు"

గార్డు అర్థమైనట్లు చూసాడు. "ఐ సీ! సమ్‌స్లిప్ అన్నమాట!.. మరేమయ్యా, ఎకామడేషన్ లేకుండా బండెక్కి ట్రావెల్ చేద్దామనకున్నారా! ఇండియన్ రైల్వేస్ నీ తాత సొమ్మనుకున్నావా! చదువుకున్న వాడివి బుద్ధిగా ప్రవర్తించు! ... ఎక్కేముందే ఎకామడేషన్ చూసకొని ఎక్కాలి. ఎక్కాక లేదని తెలుసుకొని, బండాపి దిగటం కాదు.... రూల్సు ప్రకారం నువ్విప్పుడు అయిదొందలు ఫైను కట్టాలి కాని కుర్రాడవని వదిలేస్తున్నాను, టేక్కేర్!" అన్నాడు.

మూర్తి మాట్లాడలేదు.

గార్డు మళ్ళీ ఈల ఊదాడు. చేతిలో ఉన్న పచ్చలైట చూపించాడు.

మూర్తి మళ్ళీ చటుక్కున అదే పెట్టెలో కెక్కాడు!

అంతా నిర్ఘాంతపోయారు!

గార్డు అన్నాడు: "మళ్ళీ ఎక్కావేంటి?"

తాపీగా అన్నాడు మూర్తి: "కదలాక మళ్ళీ లాగుతాను."

"మళ్ళీ కదల్తే మళ్ళీ లాగుతావు! మళ్ళీ మళ్ళీ కదల్తే మళ్ళీ మళ్ళీ లాగుతావు. అట్లా లాగుతూ లాగుతూ లాగుతూనే ఉంటావు, అవునా?"

"యస్ సర్, ఎగ్జాట్లీ!"

గార్డు మొహంలో విపరీతమైన కోపం తొంగి చూసింది. సూపర్నెంటు వైపు తిరిగి "ప్లీజ్, సర్, ఈ అలారం దుర్వినియోగ కేసు మీకప్పగిస్తున్నాను. రసీదిస్తారా?" అన్నాడు.

మూర్తి చటుక్కున ఉద్వేగంగా అందుకున్నాడు: యస్సార్, నాకదే కావల్సింది! అరెస్ట్ చెయ్యండి. పైస ఫైను కట్టను. కాని ఏం చేస్తానో తెల్సా జనరల్ మానేజర్‌కి అప్పీలు పెట్టుకుంటాను, నా మీద కేసు నేను ఒప్పుకుంటూనే, నాకీ దుస్థితి కలిగించిన బుకింగ్ క్లర్కుమీద రెట్టింపు నేరం ఉందని ఋజువు చేస్తాను. ఏమీ పట్టనట్టున్న ఛీఫ్ బుకింగ్ ఇన్‌స్పెక్టర్, ఈ సూపర్నెంట్, టి.టి.యి., చివరికి మీరు — మీ అందరి మీదా అంతకు రెట్టింపు నేరం ఉందని ఋజువు పరుస్తాను. అవతల నాకు రాబోయే ఉద్యోగం పోయినందుకు మీరంతా బాధ్యులు కాబట్టి, దాన్ని తిరిగి నాకు రప్పించే బాధ్యత మీదేనని కూడా వాదిస్తాను. అవసరమైతే ఇందుకోసం నా తల తాకట్టు పెట్టయినా డబ్బు తెస్తాను .... చెయ్యండి సార్, అరెస్ట్ చెయ్యండి! నాకదే కావాల్సింది!"

గార్డుకి తల తిరిగిపోయింది! చుట్టూమూగి వినోదం చూస్తున్న ప్రయాణీకులకి విషయం అర్థమైంది. తలకోరకంగా విమర్శ మొదలైంది. సూపర్నెంటు చిరాగ్గా అటూ ఇటూ చూస్తున్నాడు. అతని ఆజ్ఞకోసం ఎదురు చూస్తున్న రైల్వే ఎస్. ఐ. పకడ్బందీగా సిద్ధంగా ఉన్నాడు. ఇంజన్ డ్రైవర్ టి.టి.యి. ని పక్కకి పిలిచి "ఎక్కడో క్కడ దూర్చేయవయ్యా గోల!" అంటున్నాడు.

గార్డ్ సూపర్నెంటుతో "ఎవరయ్యా ఆ క్లర్కు ఉండుండి హఠాత్తుగా మనకి కొంపలంటించేసాడేంటి!" అన్నాడు.

సూపర్నెంటు గార్డుతో "ఆ క్లర్కెవరోతెల్సా? — ఇట్రండి" అని పక్కకి తీసికెళ్ళి చెవులో ఏదోచెప్పాడు.

"మగాడ్!" అరిచాడు గార్డు. తేరుకొని "అయితే అతన్నే పిలవండి! ఏం చెబుతాడో చెప్పుకోమనండి! అన్నాడు.

సూపర్నెంటూ, ఎస్.ఐ, పోర్టర్లు, తలకో దిక్కులోనూ పరిగెత్తారు. చివరికి రెఫ్రెష్‌మెంటు హాల్లో కాఫీ తాగుతున్న గబ్బచొక్కా గుమాస్తాని బయటికి లాక్కొచ్చారు.

గార్డ్ న్నాడు "ఏమయ్యా, ఈ కుర్రవాడికి ఎకామిడేషన్ చూపించి మమ్మల్ని పంపిస్తావా, మమ్మల్ని అట్టేపెట్టి బండి కదిలేంత వరకూ పోషిస్తావా?" అన్నాడు.

ఆ గుమాస్తా తంబిరుసుగా ఏదో మాట్లాడ బోయాడు. సూపర్నెంటు అతన్ని పక్కకి తీసికెళ్లి రెండుమూడు నిముషాలు హితబోధ చేసాడు.

ఏడుపు మొహం పెట్టేసాడు గుమాస్తా. అందరూ గుంపుగా అతని వెనకాల నడచిరాగా అతను బి కోచ్ వైపు కదిలాడు. బికోచ్ టి. టి యి ని కలిసాడు.

అన్నాడు "గురూ గురూ పొరబాటయి పోయింది, మినిష్టరు గారబ్బాయికి ఇవ్వకతప్పలేదు. ఇచ్చేదాక నాప్రాణం తీసాడు. ఇది ఇంత గొడవవుతుందను కోలేదు. ఎస్కేప్ అవుదామన్నా వీల్లేని పరిస్థితి. ప్లీజ్, ఎట్టా గొట్టా ఈ టిక్కెట్‌ని తీసికెళ్ళండి".

టి. టి. యి. తన చార్టువైపు చూపిస్తూ "ఎట్లాతీసికెళ్ళనయ్యా బాబూ! అంగుళం కూడాఖాళీ లేదయ్యా, ఎట్టా?" పైగా కాజీపేట, నిజాముద్దీన్ సెక్షన్‌లో స్క్వాడ్ తిరుగుతోందిట!" అంటూ లో గొంతుతో ఇంకా అన్నాడు.

"మా పెద్దమ్మాయికీ మా ఆవిడకి ఒకేసారి కాన్పొచ్చే రోజులు. ఈయన్ని తీసికెళ్ళి నేను సస్పెండయి కూర్చుంటే ఎట్టా?"

గుమాస్తా టి. టి. యి. చేతులు చటుక్కున పట్టుకున్నాడు. బొంగురు గొంతుతో అన్నాడు. "ఈయన్ని తీసుకెళ్ళక పోతే నేను సస్పెండవుతాను. ఇవ్విచేతులుకావు బాబ్బాబు! కాజీపేట తర్వాతకదా స్క్వాడ్, అంతవరకూ మీ సీటియ్యండి. అక్కడ ఎదో వేకెన్సీలో ఎడ్జస్ట్ చెయ్యండి".

"అక్కడేం ఖాళీ అవ్వవ్ !"

"పోనీ, బల్లార్షా, వార్ధా, నాగపూర్, ఇటార్సి, భోపాల్, ఎక్కడోక్కడ బాబూ, ఎక్కడోక్కడ! ఇస్తానని చెప్పండి సార్ అసలెక్కించండిబాబూ ముందర !"

టి. టి. యి. అయిష్టంగానే మూర్తితో "ఎక్కండి సార్! ఇంతకీ గాలి ఒచ్చింది నా సీటుకన్నమాట!" అన్నాడు.

ఎప్ కోచ్‌లోంచి తన రెండుసంచులూ, సూటుకేసూ తెచ్చుకుని బి కోచ్ ఎక్కి, టి. టి. యి. సీటులో కాలుమీద కాలేసుకు కూర్చున్నాడు, క్రియామూర్తి, 'కర్తనేవాడుంటే క్రియ ఫలించగలుగదా? అనుకుంటూ. నిముషం తర్వాత ముప్పావుగంట లేటుతో హడావిడిగా బయల్దేరింది కర్నాటక ఎక్స్‌ప్రెస్.